తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
09 జూన్ 2026
పేజీలు : 8




## మెట్ పల్లి ఎంపీడీవో ఆఫీస్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి మండలం మరియు మెట్‌పల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులకు రూ.69,08,004/- (అరవై తొమ్మిది లక్షల ఎనిమిది వేల నాలుగు రూపాయలు) విలువైన 69 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేశాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కౌన్సిలర్లు, మాసుల ప్రవీణ్ దొనికెల నవీన్, కోయల్కర్ లింగేశ్వర్, ఎమ్మార్వో ఇతర అధికారులు కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 08 (జనంసాక్షి);** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయని,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు.ఇట్టి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి..




**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :** ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి పిలుపునిచ్చారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రీ-లోక్ అదాలత్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు పరస్పర రాజీ ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకునేలా న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని కోరారు. మీడియేషన్ కో-ఆర్డినేటర్లు కూడా కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ మార్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా శ్రీరామ్ చిట్స్, కెనరా బ్యాంకు మేనేజర్లు తమ ఖాతాదారులతో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, ఎటువంటి అదనపు ఖర్చులు లేకుండా వివాదాలను పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీఐ సురేష్, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్, అశోక్, మీడియేషన్ కో-ఆర్డినేటర్లు ఒజ్జల శ్రీనివాస్, తునికి వేణుగోపాల్, బక్కూరి రమేష్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పోలకొండ దయాకర్ వర్మ, జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, గురిజెల గోపి, తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం నిర్మాణాన్ని ఆపాలని గ్రామ సర్పంచ్ ప్రజావాణిలో ఫిర్యాదు..

**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ శివారులోని కోనరావుపేట గ్రామానికి సమీపంలో కోళ్ల ఫారం నిర్మాణం ఆపాలని కోనరావుపేట్ గ్రామ సర్పంచ్ గంగారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏపూరి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి కోనరావుపేట్ గ్రామానికి చెందిన ప్రభుత్వ స్కూల్, శివాలయానికి 400 మీటర్ల లోపు అతి సమీపాన కోళ్ల ఫారం నిర్మాణం చేపట్టడాన్ని గ్రామస్తులతో పాటు గ్రామ సర్పంచ్ తప్పుపట్టారు. కోళ్ల ఫారం నుండి వచ్చే దుర్వాసన, ఇతర కారణాలవల్ల గ్రామంలోని ప్రజలకు అనేక జబ్బులు వస్తాయని అందువల్ల నిర్మాణాన్ని నిలుపు చేయాలని ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# కల్తీ మద్యంతో ప్రాణాలతో చెలగాటం




**ఆర్మూర్,జూన్ 8(జనంసాక్షి)** ఆర్మూర్ మున్సిపల్ రిధిలోని వైన్స్ షాపులలో కల్తీ మద్యం ఏరులై పారుతుంది.ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి ప్రీమియర్ వైన్స్ లో కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.ఈ విషయమై వైన్స్ యజమాని వైన్స్ ముందర వినియోగదారుడు గొడవకు దిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. హండ్రెడ్ పైపర్‌బాటిల్ ధర 2,970 ఉండగా 200 రూపాయలు తక్కువ తీసుకొని మద్యం బాటిల్ ను వినియోదారుడికి షాపు యాజమాన్యం అందించింది. ఇంటికి చేరుకున్న వినియోగదారుడు మద్యం బాటిల్ ని తీసి చూడగా చెత్తా చెదారం నిండి ఉండడంతో అవాక్కయ్యాడు.వైన్స్ కు చేరుకున్న యజమాని బాటిల్ ని చూపిస్తూ మద్యం షాపు యజమానితో గొడవకు దిగాడు.ఈ క్రమంలో పలువురు చొరవ తీసుకొని వేరే మద్యం బాటిల్ ను వినియోదారుడికి అప్పగించి పంపించినట్లు తెలిసింది.మద్యం దుకాణాలపై పలు ప్రక్రియల వారిగా




నిరంతరం నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ పనితీరు ఏంటో ఘటనతో అర్థమవుతుంది. గ్రామాలలోని బెల్ట్ షాపుల సంగతి పక్కన పెడితే మద్యం షాపుల్లో సైతం కల్తీ మద్యం ఘటనలు జరగడం అందర్నీ ఒకింత షాక్కు గురిచేస్తుంది. ఇకనైనా ఇలాంటి ఘటనలు పునరావడం కాకుండా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఎబివిపి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పూజం కార్తీక్



**కోనరావుపేట(జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పూజం కార్తీక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే శిశు నుండి 10వ తరగతి వరకు విద్యార్థులను మోసం చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు లేని పాఠశాలలు నడపడం చట్టవిరుద్ధమన్నారు. అనుమతి లేని బడుల్లో చదివితే విద్యార్థులకు భవిష్యత్తులో కష్టాలు తప్పవన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలను మూసివేసి, విద్యార్థులను గుర్తింపు ఉన్న పాఠశాలల్లో చేర్పాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్

## - కేసు వివరాలు వెల్లడించిన ఏసిపి జి కృష్ణ



**పెద్దపల్లి,జూన్ 08(జనంసాక్షి) :** మహారాష్ట్ర చంద్రపూర్ లోని రైతు వారి కాలనీ లో నివసిస్తున్న అరె భాగ్యవతి అనే వివాహిత సుమారు 2 రెండు లక్షల విలువగల (4.05) ఎండు గంజాయినీ విక్రయించడానికి పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో దిగి నడుస్తూ అనుమానాస్పదంగా తిరగడంతో అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి పరుగెత్తుకుతుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా నిబ్బరపోయే విషయాలు తెలుగు లోకి వచ్చాయి. ఈ సందర్భంగా కేసు వివరాలు వెల్లడించిన ఏ సి పి జి కృష్ణ. సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ నిందితురాలు బ్యూటీ పార్లర్ నడుపుకుంటూ జీవించును. ఆమె భర్త ట్రాక్టర్ డ్రైవర్ గా పని చెయ్యును, వారికీ ఒక కొడుకు(19 సం!!), ఒక కూతురు(17 సం!!) సంతానం. ఆమె భర్త గత కొన్ని సంవత్సరాల నుండి వారి వద్దకు రాకుండా తన తల్లి వద్ద గంగనగర్ గోదావరిఖని వద్ద ఉంటున్నాడు. ఈక్రమంలో నిందితురాలు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత ఆరు నెలల నుండి నాగపూర్ రైల్వే స్టేషన్ నుండి గంజాయిని తక్కువ ధరకు కొని, గోదావరిఖని పరిసర ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్ముతున్నది. అలాగే తేది 06.06.26 నాడు నాగపూర్ రైల్వే స్టేషన్ కి వెళ్లి అక్కడ ఫోన్ ద్వారా పరిచయం అయిన గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి గంజాయిని కొని దానిని ఎవరికీ అనుమానం రాకుండా బ్యాగ్ లో పెట్టుకొని తేది 07.06.26 నాడు రైలు లో పెద్దపల్లి స్టేషన్ లో దిగి నడుచుకుంటూ వస్తుండగా పెద్దపల్లి రైల్వే స్టేషన్ దగ్గరలో మద్యాహ్నం 2.30 గంటలకు పెట్రోలింగ్ చేస్తున్న పోలిస్ వారిని చూసి పరిగెత్తగా ఆమెను పట్టుకొవడం జరిగిందనీ తెలిపారు.నిందితురాలికి గంజాయి అమ్మిన గుర్తు తెలియని వ్యక్తి పరారిలో వున్నాడనీ నిందితురాలిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ ఐ జె లక్ష్మణ్ రావు, జె నరేష్, ఏ ఎస్ ఐ ఆంజనేయ రావు, కానిస్టేబుల్ కే.సతీష్,ఉమెన్ పి సి శ్రీలత లను ఉన్నత అధికురాలు అభినందించి, రివార్డ్ అందజేశారు.

# నిట్టూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు

**- గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అప్రమత్తత**

**- పెద్దపల్లి రూరల్ ఎస్సై బి మల్లేశం**



**పెద్దపల్లి,జూన్ 08(జనంసాక్షి) :** పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ .బి మల్లేశం ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి నిట్టూరు గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల కాలంలో గ్రామంలో జరుగుతున్న పరిణామాలను, వివిధ వర్గాల మధ్య నెలకొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని,శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామస్థులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, సమాజానికి పీడకలగా మారిన గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయాల పట్ల యువత, తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటిపి (ఓ టి పి)లు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వివరించారు. గ్రామంలో వివిధ వర్గాల మధ్య ఎలాంటి ఘర్షణలు, విభేదాలు తలెత్తకుండా అందరూ సామరస్యంగా, నిష్పక్షపాతంగా మెలగాలని కోరారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం నిష్ఠతో, నిరంతరం పనిచేస్తారని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.కఠిన చర్యలు మరియు కేసులు:లిలి గ్రామాలలో కక్షలను రేకెత్తిస్తూ, వివిధ వర్గాలు లేదా గ్రూపుల మధ్య గొడవలు మరియు వైషమ్యాలు సృష్టించే వారిపై పోలీసులు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.శాంతికి విఘాతం కలిగించే వ్యక్తులను, గొడవలకు కారణమయ్యే వారిని చట్టప్రకారం బైండోవర్ (భవిష్యత్తులో గొడవలు చేయబోమని, ప్రశాంతంగా ఉంటామని పూచీకత్తు తీసుకోవడం) చేయడం జరుగుతుంది. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా లేదా జైలు శిక్ష తప్పదు. గ్రామాలలోని ప్రజలందరూ ఈ విషయాలను గమనించి, ఎలాంటి గొడవలకు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని మరియు ప్రశాంత వాతావరణానికి సహకరించాలని ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య,మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జి రమేష్, సర్పంచ్ ఆకుల సువర్ణ, వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ బదిలీ



**పెద్దపల్లి,జూన్ 08(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత 3 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ కు బదిలీ అయ్యారు.ాధారణ బదిలీలో భాగంగా శ్రీధర్ కు కూడా బదిలీ అయ్యారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధిలో, సేవల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిన డాక్టర్ గా పేరుపొందారు. గత నెల క్రితం మూడు అవార్డులు సొంతం చేసుకున్న ఘనత ఆయనకే దక్కింది. తను సూపరిండెంట్ గా బాధ్యతలు చేపట్టిన నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా సేవలందించడంలో ముందున్నారని చెప్పచ్చు. ఎంతోమంది ప్రజలకు అత్యవసర పరిస్థితులలో వివిధ రకాల శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన డిఆర్ఓ**



**పెద్దపల్లి,జూన్ 08(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరిలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకు చెందిన ఎం.డి.శాబాన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ తెలిపారు. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన బి.శంకర్ తనకు దివ్యాంగుల ఫోటోలు వీల్ చైర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఓ కుశ రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన రవికుమార్ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాచ్మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భూసారాన్ని కాపాడాలి. మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి



సుల్తానాబాద్,జూన్ 08(జనంసాక్షి) : భూసార పరిరక్షణే ద్యేయంగా వ్యవసాయ శాఖ వారు నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని పైడిపల్లి తెలిపారు. సోమవారం మండలంలోని అల్లీపూర్ , రేగడిమద్దికుంట, రామునిపల్లి, కనుకుల, మంచరామి, సుద్దాల గ్రామాల్లో నిర్వహించారు. గ్రామ సభలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ఆధారంగా వర్షభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన జొన్న ఆరుతడి పంటలు అలసంద, పెసర, మినుము, కంది వంటి పంటలు వేసుకోవాలని, నీటి వసతి ఉన్న దగ్గర వరిలో స్వల్పకాలిక రకాలైన కె ఎన్ ఎం 1638, జె జి ఎల్,1798, ఆర్ ఎన్ ఆర్15048, ఎం టి యు1010, కే ఎన్ ఎం, వంటి 118 రకాలను వేసుకోవాలని రైతులకు సూచించారు.భూసార పరిరక్షణ కొరకు మట్టి నమూనాను సేకరించి ఫలితాల ఆధారంగా సిఫారసు చేయబడిన ఎరువులు వాడాలని వరి కొయ్యకాలు కాలబెట్టకుండా తిరిగి భూమిలో కలియ దున్నుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని పైడిపల్లి ఏ ఈ ఓ లు,రవితేజ, ప్రశాంత్,అనూష,పద్మ,ఆనందరావు,రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**



**సుల్తానాబాద్,జూన్ 08(జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన ప్రగ తి ప్రణాళిక కార్యక్రమమని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక విజ్ఞాన్ పాఠశాల ఆవరణలో ఆరు ఏడు ఎనిమిది వార్డులకు సంబంధించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అధ్యక్షతన జరుగగా, ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ 15 వార్డులకు గాను అన్ని వార్డులకు గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి వివిధ రకాల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రజలు తమకు సంబంధించిన వివిధ రకాల సమస్యలను వినతి పత్రాల రూపంలో అందించాలని కోరారు.ప్రజల నుండి వివిధ రకాల దరఖాస్తులను స్వీకరించారు. తడి చెత్త పొడి చెత్త సీజనల్ వ్యాధులు, పూడికతీత కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా వార్డులలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని వెంటనే కౌన్సిల్ ఆమోదంతో పరిష్కారం చేస్తామన్నారు. 15 వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పల్లె ద్వారా డాక్టర్ సింధుజ,కౌన్సిలర్లు బాకం సాయికిరణ్, ఉట్ల, గాజుల రాజమల్లు,చింతల రాజు,తొర్రి కొండ ప్రభాకర్,ఎలక్ట్రిసిటీ ఫోర్ మెన్ మామిడి శంకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ సిబ్బంది మెప్మా ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడేందుకు ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను ఉపయోగించాలి

**రాయికల్ జనం సాక్షి:**



ఆలూరు గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని సర్పంచ్ నల్లాల స్వామి కోరారు.మనం నిత్యం భోజనానికి వాడే ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు వాడకం మానేసి ప్రకృతి ద్వారా దొరికే మోదుగ ఆకుల ద్వారా విస్తారాకులు ప్లేట్లుగా తయారు చేసుకొని వాడాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రమ్య మాట్లాడుతూ ఇప్పుడు మోదుగ ఆకులు చిగురోచ్చే సమయం లేత ఆకులను వాడి ప్లేట్స్ తయారు చేయండి. మీ అవసరానికి మించి తయారు చేసినట్లయితే వాటిని మార్కెటింగ్ మేము చేయిస్తామని హామీ ఇచ్చారు. విస్తారు ఆకుల ద్వారా ఉపాధి పొందాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఉపాధి కోసం బీడీలు, పోగాకు చుట్టడం ఆరోగ్యానికి హానికరం అని సూచించారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా కార్యదర్శి మాట్లాడుతూ తవ్వకం త్వరగా అయినవారు ఇక్కడ అడవిలో దొరికే ఆకులతో ప్లేట్స్ కుట్టడం దానిద్వారా కూడా ఆదాయం, ఆరోగ్యం పొందవచ్చున్నారు, రైతులు పంటపోలాలలో వ్యర్థాలని కాల్చి వాతావరణం కాలుష్యం చేయద్దు, తోటలోనే కలియ దున్ని భూసారం పెంచాలని రైతులనుద్దేశించి మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి కోరారు... ఉపసర్పంచ్ చల్ల మహేష్,వార్డు సభ్యులు ఆకుల నర్సారెడ్డి,జీవరత్నం, జ్యోతి, స్వాతి ఫీల్డ్ అసిస్టెంట్ గాజంగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టిలైజర్ షాపు ని తనిఖీ చేసిన ఏ ఓ.యోగీత

కథలాపూర్, జూన్ 8(జనం సాక్షి )



కథలాపూర్ మండలంలోని పెగ్గర్ల గ్రామంలో మహేష్ పెర్టిలేటర్ షాపులో మండల వ్యవసాయ అధికారి కే యోగిత వీధులలో భాగంగా తనిఖీలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా రిజిస్టర్లు లైసెన్స్ బిల్ బుక్స్ పరిశీలించడం జరిగింది . ఈ దుకాణం యొక్క సీడ్స్ లైసెన్స్ 21-10 -2023 వరకు పూర్తి అయింది మరియు అప్లై కోసం పలుమార్లు చేసుకోవాలని సూచించడం జరిగింది. లైసెన్స్ రెన్యువల్ కు ఇవ్వకపోగా మళ్లీ ఇప్పుడు సీడ్స్ సెల్ చేయడానికి అని మెటీపెల్లి,ఇబ్రహీంపట్నం మరియు మొగిలిపేట్ కథలాపూర్ గ్రామాల నుండి విత్తనాలను తీసుకువచ్చి దుకాణంలో స్టోర్ చేశారు లైసెన్స్ లేకుండా విత్తనాలను అమ్మ కూడాదని సూచించినప్పటికీ స్టాక్ తెచ్చినందువలన దుకాణంలో ఉన్న మొత్తం స్టాక్ ని సీజ్ చేస్తూ పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

## కస్తూర్బా లో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కథలాపూర్, జూన్ 8(జనం సాక్షి )**

కథలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-2027 కి గాను ఇంటర్ లో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంగ్లీష్ బోధించుటకు గెస్ట్ లెక్చరర్ నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వి.లావణ్య తెలిపారు.కంప్యూటర్ సైన్స్ బోధించుటకు గాను విద్యార్హతలు బి.ఈ/బి .టెక్ (సిఎస్సి/ఐటీ )/ ఎంసీఏ/ ఎం ఎస్ సి కంప్యూటర్స్ /ఎమ్ ఎస్.ఐటీ / ఎంఎస్ఐఎస్ చదివిన వారు, ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుటకు గాను ఎమ్.ఏ ఇంగ్లీష్ మరియు బి.ఎడ్ అర్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు అర్హత పత్రాలతో పాటు పూర్తి బయోడేటా ను తీసుకొని జూన్ 11 వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోపు కస్తూర్బా గాంధీ విద్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ వి.లావణ్య తెలిపారు. గమనిక : మహిళా అభ్యర్థులకే ఆహ్వానం.

## గ్రామసభ లో అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

**ఇల్లంతకుంట జూన్ 08(జనంసాక్షి )**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర గందరగోళానికి దారితీసింది. సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సభలో, సమస్యల పరిష్కారం కంటే అధికారుల నిర్లక్ష్యంపైనే చర్చ ఎక్కువగా జరగడంతో గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.?ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వివరణ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఏఈ సభకు హాజరుకాకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం బాధ్యతాయుతమైన అధికారి అందుబాటులో లేకపోవడంపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇదే సమయంలో, ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' పథకంపై గ్రామస్తులు ఆశతో ఎంపీడీఓను వివరాలు కోరగా, ఆమె సమాధానం దాటవేయడం పరిస్థితిని మరింత వేడెక్కించింది. ఈ సభ ఇండ్లకు సంబంధించినది కాదంటూ ఎంపీడీఓ శశికళ తేల్చి చెప్పడంతో, తమకు న్యాయం జరుగుతుందని ఎన్నో ఆశలతో సభకు వచ్చిన నిరుపేదలు, లబ్ధిదారులు నిరాశతో వెనుదిరిగారు.?సభలో చోటుచేసుకున్న ఈ పరిణామాల పట్ల వార్డు సభ్యుడు మల్యాల రాజశేఖర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరడం లేదని విమర్శించారు. సర్పంచ్, ఎంపీడీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు హాజరైన ఈ సభ, ఆశించిన ఫలితాలను ఇవ్వకుండానే ముగిసింది.

## ఇంటి నిర్మాణం అనుమతి కొరకై ప్రజావాణిలో ఫిర్యాదు

**8 జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్**

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని కాలగిరి అనసూయ గంగారెడ్డి గృహ నిర్మాణం అనుమతి కొరకై సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే తనకు సంబంధించిన రాయికల్ శివారులోని సర్వే నెంబర్ 10 75 లో డాక్యుమెంట్ నెంబర్1666/2019 ద్వారా 468.18 గజముల స్థలానికి ఎల్ఆర్ఎస్ అక్షరాల 1,08,970 రూపాయల ను రైకల్ మున్సిపల్ ప్రొసీడింగ్ నెంబర్ ఎ/ఖీజీతిఎ/000022/2020 ను 21 మార్చి 2025 రోజు చెల్లించినట్లు తెలిపారు. ఇట్టి ఆధారాలతో తాను గృహ నిర్మాణం చేయదలచి అనుమతి కొరకు దరఖాస్తు ఇచ్చినట్లు బాధితులు కలగిరి అనసూయ గంగారెడ్డి తెలిపారు.





## తడిసిన ధాన్యం వెంటనే తరలించాలి..

### కొనుగోళ్లలో వేగం పెంచాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేములవాడ రూరల్ మండలం లింగంపల్లిలో కొనుగోలు కేంద్రంలో పరిశీలన**

**వేములవాడ రూరల్, జూన్ -08 (జనంసాక్షి)**

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు, ఎంత తరలించారో వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా వర్షానికి ధాన్యం తడువగా, జిల్లా కలెక్టర్ తేమ యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో వెంటనే మాట్లాడి.. లారీలు సమకూర్చాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోళ్లలో వేగం పెంచాలని, వెంట వెంటనే ధాన్యం తరలించాలని సూచించారు. కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు పంపాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం నిలువలకు అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా మండలి భవన నిర్మాణ పనులు ప్రారంభం

**ఎడపల్లి, జూన్ 8 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో సోమవారం మహిళా మండలి భవన నిర్మాణ పనులను సర్పంచ్ పరిగె సాయిలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో మంజూరైన పది లక్షలతో మహిళా మండలి భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పనులను నాణ్యతతో చేపట్టడంతో పాటు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మహిళా మండలి భవన నిర్మాణం పూర్తయితే మహిళలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఎంతో అనువుగా ఉంటుందని సర్పంచ్ పరిగె సాయిలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో పిడి సాయన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత, ఉప సర్పంచ్ స్వామి, ఎంపీడీవో శంకర్, శేఖర్ రెడ్డి, గంగాధర్, పరిగె సుమన్, వైద్యురాలు శైలజ, ఎఎస్ఐ షకీల్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోధన్ మండలంలో ప్రజా పాలన గ్రామసభలు

**బోధన్, జూన్ 8 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని పెంటాకుర్దు, పెంటాకుర్దు క్యాంపు, ఎరాజ్ పల్లి, పెగడాపల్లి, భూలక్ష్మి క్యాంప్, నాగన్ పల్లి గ్రామాలలో సోమవారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులు తమ శాఖ పనితీరును వివరించడంతో పాటు గ్రామస్తుల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యెల్ల వేణు, తహసీల్దార్ విఠల్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లి సర్పంచ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై ఫిర్యాదు

**ఎడపల్లి, జూన్ 8 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్ హనుమంతుపై అనుచిత వ్యాఖ్యలు చేసి దూర్భాషాలు ఆడిన గ్రామానికి చెందిన సుంకరి శ్రీను పై మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎడపల్లి ఎస్సై ముత్యాల రమకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్, జమ్లం సర్పంచ్ దొడ్డి శ్రీనివాస్, ఏఆర్పి క్యాంపు సర్పంచ్ పి వినోద్ కుమార్, ధర్మారం సర్పంచ్ సుందు కిషన్, మంగళ్ పాడ్ సర్పంచ్ చేపూరు వీణ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెస్సీ ఫారం సర్పంచ్ నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, అంబం సర్పంచ్ గోపరి స్రవంతి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో గ్రామసభలు

**శంకరపట్నం జూన్ 8 (జనంసాక్షి):**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ రోజు శంకరపట్నం మండలంలోని ధర్మారం, కన్నాపూర్, గుడాటిపల్లి, ముత్తారం, రాజాపూర్, గద్దపాక గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో వ్యవసాయం, పరిశుభ్రత, పచ్చదనం, విద్యాభివృద్ధి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ కే సురేఖ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) అనిత, మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను ఆయా డివిజన్లో పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలి

**కామారెడ్డి ప్రతినిధి జూన్08 (జనంసాక్షి )**

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 65 దరఖాస్తులు వచ్చాయని, అర్జీదారులు సమర్పించిన వినతులను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## రైతులకు తప్పని యూరియా కష్టాలు..!

### పద్మాజివాడి సొసైటీ ఎదుట రైతుల ఆందోళన

### యాప్ తెచ్చిన కొత్త తంటా.. రైతన్నకు ఇబ్బందులు



**సదాశివనగర్, జూన్8 (జనంసాక్షి)**

వ్యవసాయ పనులు ఊపందుకుంటున్న వేళ సదాశివనగర్ మండల రైతులకు యూరియా ఎరువు కష్టాలు తప్పడం లేదు. పద్మాజివాడి సొసైటీ ఎదుట సోమవారం రైతులు ఆందోళనకు దిగారు. ఎరువుల పంపిణీలో ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ విధానం రైతులకు కొత్త తలనొప్పిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్ పనిచేయకపోవడం, సాంకేతిక సమస్యలు తలెత్తడం, సర్వర్ డౌన్ కావడం వంటి కారణాలతో ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.వానాకాలం సాగుకు అవసరమైన సమయంలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు వ్యవసాయ పనుల ఒత్తిడి, మరోవైపు ఎరువుల కోసం కేంద్రాల చుట్టూ తిరగాల్సి రావడంతో రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యాప్ ద్వారా పంపిణీ పేరుతో ప్రభుత్వం రైతులపై అదనపు భారం మోపిందని విమర్శిస్తున్నారు. ఎరువుల కొరత లేకపోయినా పంపిణీ విధానంలో ఉన్న లోపాల వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొంటున్నారు. వ్యవసాయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని యాప్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, యూరియాను సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. "వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పే ప్రభుత్వం, రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోకపోతే పంటలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది" అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.యాప్ తంటాలు పక్కనపెట్టి రైతులకు యూరియా సకాలంలో అందించాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## టిప్పర్ మోటార్ సైకిల్ ను ఢీ



**నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని ( జనం సాక్షి)**

. ఈరోజు తిరుమనపల్లి గ్రామంలో ధర్పల్లి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక టిప్పర్ మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా తీవ్రంగా గాయపడిన ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎరుకల పోశయ్య అనే వ్యక్తి ని అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినాడు దీనిపై ఇందల్వా ఎస్సై సుమలత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

## పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యం:మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 8 (జనంసాక్షి):** వేములవాడ పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. సోమవారం.ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా 5,6,7,8,9,10,20 వార్డుల్లో పట్టణ ప్రగతి సభలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని పిలుపు నిచ్చారు. సీజనల్ వ్యాధులు,డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణ, అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలను ఇదే కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.?పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని చైర్మన్ తెలిపారు. ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి చర్యలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ గృహాల ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి, భవిష్యత్తులో వేసవి కాలంలో కూడా నీటి కొరత రాకుండా ఉంటుందని, పరోక్షంగా సకాలంలో వర్షాలు కురవడానికి ఇవి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ సమావేశాలలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు,ఆయా వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి,పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్,పోలీస్ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్పీలు,ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



## మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### అలాగే 2026-2027బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సీట్ల కేటాయింపును నిలిపివేయాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పర్లపెల్లి నాగరాజు

**జమ్మికుంట, జూన్ 08 (జనం సాక్షి):**

జమ్మికుంట పట్టణంలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనలు, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని అలాగే 2026–27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కేటాయించిన సీట్లను నిలిపివేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం పర్లపల్లి నాగరాజు మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ప్రభుత్వం కల్పించాల్సిన పుస్తకాలు, బ్యాగులు తదితర సౌకర్యాలు అందించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆయన ఫిర్యాదులో తెలిపామన్నారు. అలాగేగత ఏడాది నవంబర్ 4న పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు యాజమాన్య వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సామాజిక సంక్షేమ, బాలల సంక్షేమ శాఖ అధికారులు విచారణ నిర్వహించినట్లు కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక బాలికపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించామన్నారు.ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, ఘటనలు ఈ పాఠశాలపై వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నాగరాజు ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వెంటనే ఈ పాఠశాలపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కేటాయించిన కొత్త సీట్లను నిలిపివేయాలని ఆయన ఫిర్యాదులో కలెక్టర్‌ను కోరామన్నారు.



## బూత్ లెవెల్ ఏజెంట్లు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలి

**ఆర్మూర్,జూన్ 8(జనంసాక్షి):**

ఆర్మూర్ పట్టణంలో నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ బిఎల్ఎస్,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ,ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఏఐసీసీ జి.ఆదిత్య రెడ్డి, హెల్త్ మహిళా కమిషన్ చైర్మన్ కవిత రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను ప్రారంభించిందని ఈ నెల 25 వ తేదీ నుండి వచ్చే నెల 24 వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.ఓటర్ల సర్వేలో భాగంగా ప్రతి బూత్ కు కేంద్రం నుండి ఒక బూత్ లెవెల్ ఆఫీసర్ వస్తారని, వారు 2002 ఓటర్ల జాబితా ద్వారా సర్వే చేస్తూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను తొలగించే విధంగా చేస్తారని దానిని ఆపడానికి కాంగ్రెస్ పార్టీనుండి ప్రతి బూత్ కు బూత్ లెవెల్ ఏజెంటును నియమించమని,బూత్ లెవెల్ ఏజెంట్లు ఆఫీసర్లతో పాటు గ్రామాలలో తిరుగుతూ ఎక్కడ కూడా మనకు అనుకూలమైన ఒక్క ఓటు పోకుండా చూడాలన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లప్పుడూ ఏజెంట్లతో అందుబాటులో వుంటూ పర్యవేక్షించాలని మండల అధ్యక్షులు గ్రామంలో కచ్చితంగా తిరగాలి.

కొత్త ఓటును ఆడ్ చేయడానికి ఫార్మ్ 6 ఉంటుందని, నకిలీ ఓటును తొలగించడానికి ఫార్మ్ 7 వుంటుందని, ఏదైనా సవరణ ఉంటే ఫార్మ్ 8 ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బృందం అబ్దుల్ రావుఫ్,శశాంక్ పసుపులేటి,షాకీర్,సీనియర్ నాయకులు,జిల్లా మాజీ గ్రంథాలయ అధ్యక్షులు మారా చంద్రమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముస్కు వెంకట్రామ్ రెడ్డి, మాక్లూర్ మండల అధ్యక్షులు రవి ప్రకాష్, నందిపేట్ మండల అధ్యక్షులు మహిపాల్,ఆర్మూర్ మండల అధ్యక్షులు చిన్న రెడ్డి,డొంకేశ్వర్ మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శులు మీర్ మాజీద్,అసెంబ్లీ యూత్ అధ్యక్షులు ప్రశాంత్,జిల్లా సెక్రెటరీ సాయినాథ్ గౌడ్, నాయకులు,కార్యకర్తలు,బూత్ అధ్యక్షులు కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఓటీపీ కొట్టేలోపే స్టాక్ ఖాళీ.. యూరియా కోసం రైతుల పడిగాపులు

**సిరికొండ, జూన్ 8 (జనం సాక్షి):** ఖరీఫ్ సీజన్‌లో యూరియా ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా బుకింగ్ కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు యూరియా స్టాక్ అందుబాటులో ఉంటుందని చెబుతున్నప్పటికీ, ఆ సమయానికి రైతులు ఓటీపీ నమోదు చేసి లాగిన్ అయ్యేలోపే "స్టాక్ అయిపోయింది" అనే సందేశం వస్తోందని వాపోతున్నారు. దీంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఉదయం నుంచే బుకింగ్ కేంద్రాల వద్ద నిరీక్షించినా సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాల కారణంగా బుకింగ్ పూర్తి కావడం లేదని రైతులు చెబుతున్నారు. తీరా తమ వంతు వచ్చే సరికి స్టాక్ లేదని చూపిస్తుండటంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు రైతులకు తమ గ్రామాలకు సమీపంలోని 5 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోనే



యూరియా అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం 15 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న సొసైటీలు లేదా రైతు సేవా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. దీంతో సమయం వృథా కావడమే కాకుండా రవాణా ఖర్చులు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక యూరియా బస్తా వెనుక అదనంగా రూ.30 నుంచి రూ.50 వరకు ఖర్చు అవుతోందని పేర్కొంటున్నారు. రైతుకు సమీపంలో ఉన్న సహకార సంఘం లేదా సొసైటీని యూనిట్‌గా తీసుకుని యూరియా పంపిణీ చేస్తే రైతులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. "ఇలా అయితే రైతు పంట పొలాల్లో యూరియా చల్లినట్లే" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వర్ సమస్యలను పరిష్కరించి రైతులకు సులభంగా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నూతన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకు పెద్దవాల్గొట్ గ్రామస్తుల ఘన సన్మానం

**సిరికొండ, జూన్ 8 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని పెద్దవాల్గొట్ గ్రామంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్‌డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా శాఖ) ఏఈకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. గ్రామానికి విచ్చేసిన ఏఈను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. నూతన ఏఈ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టి. రాము, వార్డు సభ్యులు గోపి, రాజేందర్, సురేందర్ రెడ్డి ఎన్ఎం, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొని నూతన ఏఈకి శుభాకాంక్షలు తెలిపారు.





## అగ్నివీర్ కు ఎంపికైన నలుగురు విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు

**జనం సాక్షి జూన్ 8 గాంధారి:** గాంధారి మండల కేంద్రంలో గల విజ్ఞాన్ హై స్కూల్ లో చదువుతున్నటువంటి నలుగురు విద్యార్థులైన ఆకాష్ భీమ్రావు శ్రీకాంత్ జైపాల్ లు అగ్నిలో ఉద్యోగాలకు ఎంపికైనందున పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుల సమయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విట్టల్ మాట్లాడుతూ అగ్ని వీర్ కు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని వారి దేశానికి సేవలు అందించి అందరికీ పేరు తేవాలని,ఇంకా ఎన్నో ఉన్నత పదవులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు సంజీవ్ రవిశంకర్ భూమిరెడ్డి కవిత అంకిత శిల్ప ఉమా తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి

**కామారెడ్డి ప్రతినిధి (జనం సాక్షి)జూన్ 08**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు లో ఈ రోజు అనగా సోమవారం ఉదయ 8 గంటలకు మున్నూరు కాపు సంఘంలో 12వ వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, ఇంకుడు గుంత, డ్రైనేజీ, పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ,వార్డు సమస్యలపై చర్చించడం జరిగిందని ఈ సమస్యలపై పరిష్కారానికి 12 వ వార్డు కౌన్సిలర్ గా తనవంతు కృషి చేస్తానని కాసర్ల గోదావరి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ శ్రీమతి కాసర్ల గోదావరి స్వామి , మున్సిపల్ కమిషనర్ పర్వతాలు వార్డు సూపర్వైజర్ లలిత వార్డ్ ఆఫీసర్ వినయ్ కుమార్ మాజీ కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజి రావు, ఆశా వర్కర్లు డ్వాక్రా సంఘం లీడర్లు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల కబ్జాలను అరికట్టాలి

### కలెక్టరేట్ ఎదుట రావుట్ల గ్రామస్తుల ధర్నా

**సిరికొండ, జూన్ 8 (జనంసాక్షి):** సిరికొండ మండలం రావుట్ల గ్రామ సర్పంచ్ రావుట్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గ్రామ పరిసరాల్లోని అటవీ భూములను కొంతమంది అక్రమంగా కబ్జా చేసి అడవులను నాశనం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా అటవీ, రెవెన్యూ శాఖ అధికారులను పలుమార్లు కలిసి సమస్యను విన్నవించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను నరికివేయడం, అటవీ భూములను ఆక్రమించడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, భవిష్యత్తులో గ్రామానికి అడవి అనే ఆనవాలు కూడా లేకుండా పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అటవీ భూములను కబ్జాదారుల చెర నుంచి రక్షించి, ఆక్రమణలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిశీలించి రావుట్ల గ్రామానికి న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో గ్రామ సర్పంచ్ రావుట్ల రాజ్‌కుమార్‌తో పాటు వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పని వద్దే గ్రామసభ..

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**పెద్ద కొడప్గల్ జూన్ 08 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామ చెరువులో ఉపాధి హామీ పని వద్ద సోమవారం సర్పంచ్ చైతన్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శివాజీ గ్రామసభ ఉద్దేశాన్ని తెలిపారు. పెన్షన్ లు, ఎస్ఐఆర్ రిపోర్ట్, ప్రీ ప్రైమరీ పాఠశాలతో పాటు పలు అంశాలపై చర్చించారు. ప్రజల వద్దకే వెళ్లి గ్రామ సభ ఏర్పాటు చేయటంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బలరాం, ఎంపీడీవో అభినవ్ చందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.



# విజిలెన్స్ తనిఖీల తీరుపై ప్రజావాణిలో ఫిర్యాదు

## ప్రజావాణిలో స్పందించిన కలెక్టర్.. ఎస్ఈ సమక్షంలోనే చర్యలకు ఆదేశాలు

**కామారెడ్డి జూన్ 08 (జనం సాక్షి)**

భిక్కనూర్ మండలంలో టీజీఎన్పీడీసీఎల్ అధికారులు నిర్వహించిన విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు, కనెక్టెడ్ లోడ్ పెంపు, భారీ బకాయిల విధింపు, నిబంధనల అమలులో ఏకరీతి లేకపోవడంపై నవజ్యోతి దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ మరియు ఆర్టీఐ రక్షక్ భిక్కనూర్ మండల కన్వీనర్ చికోటి సాయి మణికంఠ జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, భిక్కనూర్ మండలంలోని కొందరు విద్యుత్ వినియోగదారులపై విజిలెన్స్ తనిఖీలు నిర్వహించి, కనెక్టెడ్ లోడ్‌ను అధికంగా నిర్ధారించి భారీ మొత్తంలో బకాయిలు విధించారని పేర్కొన్నారు. వాస్తవంగా ఉన్న లోడ్‌తో పోలిస్తే అధికంగా అంచనా వేసినట్లు బాధితులు భావిస్తున్నారని, ఆ లెక్కింపులకు సంబంధించిన విధానంలో తగిన పారదర్శకత పాటించలేదని ఫిర్యాదులో తెలిపారు. తనిఖీలకు ముందు ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయలేదని, తనిఖీకి వచ్చిన అధికారులు పూర్తి స్థాయిలో తమ గుర్తింపు వివరాలు తెలియజేయలేదని, తనిఖీ రికార్డులను కూడా అందించలేదని వినతిపత్రంలో ఆరోపించారు. అదేవిధంగా కనెక్టెడ్ లోడ్ పెంపు, బకాయిల లెక్కింపుకు ఆధారమైన వివరాలను స్పష్టంగా వివరించలేదని పేర్కొన్నారు. మండలంలోని అనేక ఇళ్లలో ఫ్రిజ్‌లు, కూలర్లు, గీజర్లు, వాషింగ్ మెషీన్లు, నీటి మోటార్లు, ఎయిర్ కండీషనర్లు వంటి విద్యుత్ పరికరాలు వినియోగిస్తున్నప్పటికీ, కొంతమంది వినియోగదారులపై మాత్రమే ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించడం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. అన్ని వినియోగదారులపై ఒకే విధంగా తనిఖీలు నిర్వహించకుండా ఎంపిక చేసిన వారిపైనే చర్యలు తీసుకోవడం వల్ల వివక్షత చోటుచేసుకున్నట్లు భావిస్తున్నారని పేర్కొన్నారు. విజిలెన్స్ తనిఖీల అనంతరం విధించిన బకాయిల కారణంగా పలువురు వినియోగదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ అంశంపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని కోరారు. అలాగే కనెక్టెడ్ లోడ్ అంచనాలు, బకాయిల లెక్కింపులను పునఃపరిశీలించాలని, శాఖాపరమైన విధానాల్లో పారదర్శకత తీసుకు



రావాలని, భిక్కనూర్ మండల వ్యాప్తంగా ఒకే విధమైన లోడ్ సర్వే నిర్వహించాలని, విధానపరమైన లోపాలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు, ఆర్టీఐ దరఖాస్తులు, కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరం (సీజీఆర్ఎఫ్)కు వినతులు, చీఫ్ విజిలెన్స్ అధికారితో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు సమర్పించినట్లు తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, అక్కడే ఉన్న విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) దృష్టికి అంశాన్ని తీసుకెళ్లి, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు..!

## యాప్ తెచ్చిన కొత్త తంటా.. రైతన్నకు ఇబ్బందులే..!



**సదాశివనగర్, జూన్8 (జనంసాక్షి):** వ్యవసాయ పనులు ఊపందుకుంటున్న వేళ సదాశివనగర్ మండల రైతులకు యూరియా ఎరువు కష్టాలు తప్పడం లేదు. ఎరువుల పంపిణీలో ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ విధానం రైతులకు కొత్త తలనొప్పిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్ పనిచేయకపోవడం, సాంకేతిక సమస్యలు తలెత్తడం, సర్వర్ డౌన్ కావడం వంటి కారణాలతో ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.వానాకాలం సాగుకు అవసరమైన సమయంలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు వ్యవసాయ పనుల ఒత్తిడి, మరోవైపు ఎరువుల కోసం కేంద్రాల చుట్టూ తిరగాల్సి రావడంతో రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యాప్ ద్వారా పంపిణీ పేరుతో ప్రభుత్వం రైతులపై అదనపు భారం మోపిందని విమర్శిస్తున్నారు.ఎరువుల కొరత లేకపోయినా పంపిణీ విధానంలో ఉన్న లోపాల వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొంటున్నారు. వ్యవసాయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని యాప్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, యూరియాను సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.”వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పే ప్రభుత్వం, రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోకపోతే పంటలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది” అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.యాప్ తంటాలు పక్కనపెట్టి రైతులకు యూరియా సకాలంలో అందించాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# డీఈఓ కార్యాలయంలో ఆర్ టి ఐ ఆక్ట్ ద్వారా రికార్డుల తనిఖీ

## బయటపడుతున్న అనుమానాస్పద అంశాలు..

గోదావరిఖని, జనంసాక్షి:
సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా పొందిన హక్కును వినియోగించుకొని సామాజిక కార్యకర్త పెద్దపల్లి జిల్లా డీఈఓ కార్యాలయంలో జిల్లాలోని, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పలు కీలక రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూరుగు వంశీకృష్ణ, సార్ల ఉదయ్, ఎండి. నిజాం మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలల అనుమతులు, గుర్తింపులు, నిర్వహణ విధానాలు, నిబంధనల అమలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల అనుమతులు, భవన భద్రతా ధృవపత్రాలు, శానిటేషన్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, విద్యార్థుల నమోదు వివరాలు వంటి అంశాలలో అనేక సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయా? సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? లేదా అనే విషయాలపై పూర్తి సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా రంగంలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, నిర్లక్ష్యం జరిగినా వాటిని ప్రజల ముందుకు తీసుకువచ్చి బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాడతామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందేనని, విద్యా రంగంలో పారదర్శకత



మరియు జవాబుదారీతనం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బూరుగు వంశీకృష్ణ, సార్ల ఉదయ్, ఎండి. నిజాం తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీఐ చట్టం గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి..**

సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ యాక్ట్) ప్రతి పౌరునికి ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే శక్తివంతమైన చట్టమని సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక ముఖ్యమైన సాధనమని ఆయన అన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా పొందాలని సూచించారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని బూరుగు వంశీకృష్ణ కోరారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకురాలు లావణ్య..

గోదావరిఖని, జనంసాక్షి:
గోదావరిఖని రిటైల్ మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మూడు దుకాణాలు దగ్ధమైన ఘటనపై సమాచారం అందుకున్న బీజేపీ నాయకులు సొమరపు లావణ్య –అరుణ్ కుమార్ సోమవారం ఉదయం మార్కెట్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాద బాధిత వ్యాపారులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై ఆరా తీసిన వారు, ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందించాలని కోరారు. అనంతరం మార్కెట్‌లోని పరిస్థితులను పరిశీలించిన నాయకులు, అక్కడ సరైన మౌలిక సదుపాయాల కొరత ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, పాలకమండలి మరియు స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి కారణంగా మార్కెట్‌లో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని విమర్శించారు. ముఖ్యంగా మహిళల కోసం తగిన మూత్రశాలలు లేకపోవడం, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, మార్కెట్ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారులు, ప్రజలకు



అవసరమైన మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని, భవిష్యత్తులో ఇటువంటి అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## బదిలీపై వెళ్తున్న కేడీసీసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌ను

# ఘనంగా సత్కరించిన తిప్పర్తి రామ్ కిషన్

**మల్లాపూర్.జూన్ 08(జనంసాక్షి)**



మల్లాపూర్ మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్న చిలువరి శ్రీనివాస్ బదిలీపై ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోకి వెళుతున్న శ్రీనివాసుని తెలంగాణ రాష్ట్ర కేడీసీసీ బ్యాంకు అప్రైజర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తిప్పర్తి రామకిషన్ ఘనంగా సత్కరించినారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులతో పాటు కేడీసీసీ బ్యాంక్ సిబ్బంది,కస్టమర్లు పాల్గొని శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడినారు .

# గ్రామసభల్లో అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన

## చిన్నవాల్గొట్ గ్రామంలో గ్రామ సభ లో పాల్గొన్న ఎంపీడీఓ

## పెద్ద వాల్గొట్ గ్రామంలో గ్రామ సభ



**సిరికొండ, జూన్ 8 (జనం సాక్షి):**
సిరికొండ మండలంలోని సిరికొండ, చిన్న వాల్గొట్, పెద్ద వాల్గొట్ గ్రామాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పంటల మార్పిడి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్న వాల్గొట్ గ్రామంలో ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, ఏఈఓ ప్రణతి, సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరం గురించి గ్రామస్తులకు వివరించారు. ఏఈఓ ప్రణతి మాట్లాడుతూ రైతులు అరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. గతంలో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్ వంటి పంటలు సాగు చేసేవారని, ప్రస్తుతం వరి సాగుకే పరిమితమవుతున్నారని తెలిపారు. రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటిస్తూ ఆయిల్‌పామ్ తోటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.పెద్ద వాల్గొట్ గ్రామంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ టి. రాము, గ్రామ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జల్ జీవన్ మిషన్, గ్రామ పరిశుభ్రత, తడి–పొడి చెత్త నిర్వహణ, అర్ధతడి పంటల సాగుపై అవగాహన కల్పించారు.సిరికొండ మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి నర్సయ్య, సర్పంచ్ సాయిచరణ్, ఉపసర్పంచ్ గ్యామా శోభన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఎంఆర్వోను కలిసి ఎల్లమ్మ చెరువు కాలువ విస్తరణతో పాటు గ్రామంలోని వాగుల వెడల్పు పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రయాణికుల రద్దీని పరిశీలించిన రీజనల్ మేనేజర్ బి. రాజు

**కరీంనగర్ టౌన్, జూన్ 8, ( జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ రీజియన్ పరిధిలోని డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్‌లో సోమవారం వివిధ రూట్లలో ఉన్న ప్రయాణికుల రద్దీని రీజనల్ మేనేజర్ బి. రాజు పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని బస్ స్టేషన్ సూపర్వైజర్ రామకృష్ణకు సూచించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - గ్రామాభివృద్ధికి ప్రజలే కేంద్రబిందువు

## కాచారం గ్రామ సర్పంచ్ చిట్యాల హైమావతి-సురేష్



మేడిపల్లి,జూన్ 8 (జనంసాక్షి): ప్రజల అవసరాలు, గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యక్షంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో గ్రామ సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించబడింది. గ్రామసభలో గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి నేరుగా సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రజల సూచనలు మరియు అవసరాల ఆధారంగానే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించ బడతాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజుమ,ఆర్ ఐ మంగే నాయక్, జె ఏల్ ఎం రాజేందర్, గ్రామ కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చేందుకు గ్రామస్థులు సహకరించాలని సర్పంచ్ గండి నారాయణ

రుద్రంగి జూన్ 8 (జనంసాక్షి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రుద్రంగిగ్రామ సర్పంచ్ గండి నారాయణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పర్యవరణ పరిరక్షణ గురించి ప్రజలకు వివరించారు.గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు.అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని చెత్త చెదారం బయట పడేయకుండా గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. రెండు సంవత్సరాల ప్రజా పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహాలక్ష్మి సిలిండర్లు,తెల్ల రేషన్ కార్డులు, రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,గృహ జ్యోతి పథకం,పెన్షన్ చేయూత,మహిళ సంఘాలకు వడ్డీ లేని రూణాలు,ఇందిరమ్మ చీరలు,కళ్యాణ లక్ష్మి పథకం,అలాగే ఫ్రీ బస్,సన్న బియ్యం,వంటి పథకాలను ప్రజలకు అందించినట్టు తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సహకారంతో రుద్రంగి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో,ఏమ్మార్వో పుష్పలత,ఎంపిడిఓ నట్రాజ్,ఎస్ ఐ మోతీరామ్,ఎంపిఓ రాజేశ్వర్,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాస్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత,ఏపిఎం రజిత,విద్యుత్ ఏఈ శ్రీనివాస్,హెడ్ మాస్టర్ సమ్మిరెడ్డి,ఏఈఓ జ్యోతి,కార్యదర్శి స్వామి,ఏఎన్ఎం రాజేశ్వరి,విజయ,టిఏ. దనుంజయ్,
వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో ఎన్‌పీడీసీఎల్ లోని 160 కెవిఏ పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కరీంనగర్ టౌన్, జూన్ 8 ( జనం సాక్షి)

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) పరిధిలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన 160 కేవీఏ సామర్థ్యంతో కూడిన పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సంస్థలోనే తొలిసారిగా కరీంనగర్ జిల్లాలో ప్రారంభించారు. కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలోని టౌన్-5 సెక్షన్‌లో ఉన్న రద్దీ ప్రాంతమైన టవర్ సర్కిల్‌లో ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) మధుసూదన్ సోమవారం ఛార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత భద్రతాయుతంగా, సమర్థవంతంగా మార్చేందుకు పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉపయోగపడతాయని తెలిపారు. వీటి ద్వారా ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించవచ్చని పేర్కొన్నారు.ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ ట్రాన్స్‌ఫార్మర్ పనితీరు సంతృప్తికరంగా ఉంటే భవిష్యత్తులో ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా ఇలాంటి వ్యవస్థలను విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) అశోక్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కరీంనగర్ రవీందర్, డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కరీంనగర్ టౌన్ జంపాల రాజం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ టౌన్-1 పంజాల శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ టౌన్-5 దామెర స్వదేశ్, ఏపెక్ పవర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ ఎం. ప్రదీప్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పోరాటం

## జూన్ 13న గోదావరిఖనిలో పాదయాత్ర..



గోదావరిఖని, జనంసాక్షి : గోదావరిఖనిలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి మాట్లాడుతూ, సింగరేణిలో కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు నిర్వహణ, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జాయినింగ్ ఆర్డర్లు వంటి సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కుల కోసం టీబీజీకేఎస్‌కు మద్దతుగా జూన్ 13న గోదావరిఖని విఠల్ నగర్ క్లబ్ నుండి ఆర్జీ-1 జీఎం కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు పర్లపల్లి రవి, జేబీ రాజు, వాసర్ల జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సీఐటీయూ డిమాండ్

కరీంనగర్ టౌన్, జూన్ 08, (జనంసాక్షి)

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, యూనియన్ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి చట్టబద్ధ సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కేటగిరీల సిబ్బందికి రెండో పీఆర్సీ వర్తింపజేయాలని కోరారు.జీఓ నెం.51 సవరణ, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, కారోబార్‌లు, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మరణించిన లేదా పనిచేయలేని కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు కల్పించడంతో పాటు దహన సంస్కారాల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి సారయ్య, ఆకునూరి సుధాకర్,బొజ్జా మధు నక్కమైసా లక్ష్మీమి,రుద్రారపు నాంపెల్లి, వడ్లూరి లక్ష్మినారాయణ, ఎండిగ రవీందర్ రావు, కాశిపాక శంకర్, దాసారపు జంపయ్య, పోతుల రమేష్, గాజర్ల రాజు, లద్దునూరి కుమార్, పెరుగు అశోక్, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహా సభల్లో మెట్ పల్లి కవులు



మేట్ పల్లి జగిత్యాల జిల్లా జూన్ 08 (జనంసాక్షి): రాజమహేంద్రవరం లో శనివారం ప్రారంభం అయిన 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో మెట్ పల్లి జాతీయ సాహిత్య పరిషత్ సభ్యులు పాల్గొని, తమ కవితల్ని వినిపించారు. మెట్ పల్లి జాతీయ సాహిత్య సభ్యులు అయిన పెండెం శివానంద్, సోప్పరి శ్రీనివాస్, తంగళ్లపల్లి నవీన్ కుమార్ లు శనివారం రాజమండ్రిలో జరిగిన సభల్లో పాల్గొని తెలుగు భాషా ఔన్నత్యం పై కవితగానం చేసారు. అనంతరం వీరు నిర్వాహకుల చేత సన్మానం తో పాటూ మెమెంటో అందుకున్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేంద్ర శర్మ, ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్, కోశాధికారి గుంటుక అశోక్, ప్రచార కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, పెరంబుదూర్ లింబగిరి స్వామి, బండి సుధాకర్, బాస మంజుల, గుంటుక గంగాధర్, గౌరవ అధ్యక్షులు మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షుడు గుర్రాల మాధవ్, ఉపాధ్యక్షురాలు మాడభూషి భూలక్ష్మి లు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారు భవిష్యత్తు లో సాహితి రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్బంగా వారు ఆకాంక్షించారు.

# ఈ నెల 20 న లోక్ అదాలత్ విజయవంతం చేద్దాం

## జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి



మేట్ పల్లి జగిత్యాల జిల్లా జూన్ 08 (జనంసాక్షి): ఈ నెల 20 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రో లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు పరస్పరం రాజీ పడటంలో న్యాయవాదులు మరియు పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. మీడియాషన్ కో ఆర్డినేటర్లు కూడా కాక్షిదారులని కౌన్సిలింగ్ ద్వారా రాజీ పడేట్టు కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీరామ్ చిట్స్ మరియు కెనరా బ్యాంకు మేనేజర్లు కూడా వారి ఖాతాదారులపై కేసులు విరమించుకోవడానికి చర్చల ద్వారా ప్రయత్నించాలని కోరారు. ఈ సమావేశం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీఐ సురేష్, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్, అశోక్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, తునికి వేణు గోపాల్, బక్కూరి రమేష్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పోలకొండ దయాకర్ వర్మ జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, గురిజెల గోపి, తుల రాజేందర్ ఉన్నారు.